గెస్ట్ టీచర్ల వేతన కోతను విరమించుకోవాలి

- టిఎస్‌యుటిఎఫ్ డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మహాత్మా జ్యోతిరావు ఫూలే తెలంగాణ బిసి సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో పని చేస్తున్న గెస్ట్ ఉపాధ్యాయుల వేతన కోతలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సొసైటీ కార్యదర్శి మల్లయ్య బట్టును శుక్రవారం హైదరాబాద్‌లో టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి కలిసి వినతిపత్రం అందజేశారు. సెప్టెంబర్, అక్టోబర్‌లో దసరా సెలవులున్నందున 100 పీరియడ్లకు బదులు 64 పీరియడ్లకే గౌరవ వేతనం చెల్లించాలంటూ ఆ సొసైటీ కార్యదర్శి ఆదేశించటాన్ని తీవ్రంగా ఖండించారు. బిసి గురుకుల విద్యాసంస్థల్లో రెగ్యులర్ ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నందున మూడు వేలమంది గెస్టు టీచర్లు పనిచేస్తున్నారని వివరించారు. వారు ప్రతిరోజూ ఆరు/ ఏడు పీరియడ్లను (సగటున నెలకు 150 పీరియడ్లకు పైగా) బోధిస్తున్నారని తెలిపారు. సెల్ఫ్ స్టడీ, నైట్ స్టడీ పర్యవేక్షణ, నైట్ స్టే తదితర విధులునూ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రతినెలా గరిష్ఠంగా 100 పీరియడ్లు మాత్రమే లెక్కగట్టి రూ.24 వేలు గౌరవ వేతనం చెల్లిస్తున్నారని తెలిపారు. అయితే మునుపెన్నడూ లేని విధంగా ఈ ఏడాది దసరా సెలవుల కాలానికి వేతనంలో కోత విధించటం వల్ల వారికి గౌరవ వేతనంలో రూ.పది వేల వరకు కోత పడనున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. గెస్ట్ టీచర్లకు సహజంగానే శ్రమకు తగిన వేతనం ఇవ్వడం లేదని విమర్శించారు. గెస్ట్ టీచర్ల ఆవేదనను మానవతా దృక్పథంతో అర్థం చేసుకుని వేతనంలో కోతను విరమించుకుని సెప్టెంబర్, అక్టోబర్‌లో పూర్తి వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

బిజెపికి ఎదురుదెబ్బే..

- డిపాజిట్ దక్కకుండా తీర్పివ్వాలి
- కమ్యూనిస్టులు బలపర్చిన అభ్యర్థిపై ప్రత్యర్థి ఎవరైనా గెలవలేరు
- 40 వేల మెజార్టీతో ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయం : తమ్మినేని

సమావేశంలో మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిజెపి చేసిన ఎత్తుగడను మునుగోడు నియోజకవర్గంలో చిత్తు చేసి డిపాజిట్టైనా దక్కకుండా ప్రజలు తీర్పు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉప ఎన్నిక ప్రతిష్టాత్మకమైందని, రాష్ట్ర ప్రజలంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఎన్నికలో 40 వేల మెజార్టీతో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలవబోతున్నారని చెప్పారు. రాజగోపాల్‌రెడ్డి బిజెపిలో చేరకముందు ఉన్న బిజెపి నేతలు, నాయకులు ప్రస్తుతం ప్రత్యామ్నాయం వెతుక్కుంటున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. మునుగోడులో బిజెపి వేసిన ఎత్తుగడ ఫలించలేదని, దానికే ఎదురు దెబ్బ తగులుతోందని చెప్పారు. మతోన్మాద బిజెపి పట్ల వ్యతిరేకత వ్యక్తం చేస్తూ చైతన్యం ప్రదర్శిస్తున్న నియోజకవర్గ ప్రజలకు సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ నేతలు తమకు వచ్చే ఓటునూ వమ్ము చేసుకుంటున్నారన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్‌లో ఒక బాధ్యతాయుత స్థానంలో ఉండి.. బిజెపిలో ఉన్న తన తమ్ముడు రాజగోపాల్ రెడ్డిని గెలిపించాలని ఒక ఓటర్‌కు ఫోన్ చేయడంతో పాటు తానే పిసిసి అధ్యక్షుడిని కాబోతున్నానని చెప్పుకుంటున్న పరిస్థితి ఎందుకు వచ్చిందో కాంగ్రెస్ నాయకులు ఆలోచించుకోవాలని సూచించారు. నిబద్ధతగా పనిచేసే కమ్యూనిస్టులపై కాంగ్రెస్, బిజెపి నాయకులు నోరు పారేసుకున్నారని విమర్శించారు. తప్పులు వారి వద్ద ఉంచుకొని ఎదుటివారిపై దాడులు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. కమ్యూనిస్టు, టిఆర్ఎస్ ఐక్యతతో నియోజకవర్గంలో మంచి స్పందన లభిస్తుందన్నారు. కమ్యూనిస్టులు బలపరిచిన అభ్యర్థిపై ప్రత్యర్థి ఎంత బలవంతుడైనా గెలవలేడన్న మాట ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నామన్నారు.

దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి ప్రభుత్వం కారుచౌకగా ప్రయివేటీకరణ చేసిందన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం ఒక్క నోటిఫికేషన్ కూడా వేయలేదని, దీంతో దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిందని చెప్పారు. దేశంలో హిట్లర్ రాజకీయాన్ని తీసుకురావాలని బిజెపి ప్రయత్నిస్తోందని విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. దేశభక్తి ముసుగులో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు హోల్‌సేల్‌గా అమ్మేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి మతోన్మాద, అరాచక పాలనకు వ్యతిరేకంగా పోరాడే ప్రగతిశీల, లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలతో కలిసి పనిచేయడంలో భాగంగానే టిఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మకాం వేసేందుకు.. దక్షిణ తెలంగాణలో బలం పెంచుకోవాలన్న దురుద్దేశంతోనే బిజెపి పెద్దలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వేల కోట్ల కాంట్రాక్టులు ఇచ్చి రాజీనామా చేయించి ఉపఎన్నిక తెచ్చారని విమర్శించారు. మతోన్మాదాన్ని ప్రేరేపిస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి తమకు ప్రథమ శత్రువని, దాన్ని ఓడించడమే తక్షణ రాజకీయ అవసరమని చెప్పారు. ప్రభుత్వరంగ సంస్థలను కాపాడాలని, ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు అమలు జరపాలని, నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, చిన్నపాక లక్ష్మీనారాయణ, మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న, సిపిఎం మండల కార్యదర్శి మిర్యాల భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై, కానిస్టేబుల్ ప్రాథమిక పరీక్షా ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన ఎస్సై, కానిస్టేబుల్ ప్రాథమిక పరీక్షా ఫలితాలను పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు శుక్రవారం వెల్లడించింది. సివిల్ ఎస్సై ప్రిలిమినరీ పరీక్షలో 46.80 శాతం, సివిల్ కానిస్టేబుల్ ప్రాథమిక పరీక్షలో 31.40శాతం, రవాణా కానిస్టేబుల్ పరీక్షలో 44.84శాతం, ఎక్సైజ్ కానిస్టేబుల్ పరీక్షలో 43.65శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొంది. పోలీస్ సివిల్ విభాగంలో 15,644.. ఆబ్కారీశాఖలో 614.. రవాణాశాఖలో 63 కానిస్టేబుల్ పోస్టుల కోసం 1601 కేంద్రాల్లో ఆగస్టు 7న ప్రాథమిక పరీక్ష జరిగింది. మొత్తం 6,61,198 మంది దరఖాస్తుదారులకు గాను 6,03,955 (91.34శాతం) మంది హాజరయ్యారు. అభ్యర్థులు మొబైల్ నంబర్, పాస్‌వర్డ్ ఎంటర్ చేసి ఫలితాలను తెలుసుకోవచ్చని పోలీసు నియామక సంస్థ తెలిపింది. తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు (టిఎస్ఎల్‌పిఆర్‌బి) నిర్వహించిన ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల రాత పరీక్షల కటాఫ్ మార్కులను ప్రభుత్వం సవరించింది. 200 మార్కులకుగాను 60 మార్కులు ఓసీలకు, 50 బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు 40 మార్కులు ఉంటాయని పేర్కొంది. గతంలో ఈ మార్కులు ఓసీలకు 80, బీసీలకు 70, ఎస్సీ, ఎస్టీలకు 60 ఉండగా.. దీన్ని సవాలు చేస్తూ హైకోర్టులో పలువురు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ సివి భాస్కర్‌రెడ్డిల ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషన్ విచారణలో ఉండగానే ప్రభుత్వం కటాఫ్‌లను సవరించడంతో ధర్మాసనం పిటిషన్‌పై విచారణను మూసివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భారీ అవినీతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీలో కాగ్‌కు ఫిర్యాదు చేశారు.వైఎస్ఆర్ ప్రభుత్వం రూ. 38వేల కోట్లతో పూర్తిచేసి, 16లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని ప్రణాళికలు రూపొందించారని తెలిపారు. కానీ..కెసిఆర్ ప్రభుత్వం లక్షా 20వేల కోట్లకు నిర్మాణ విలువ పెంచారని తెలిపారు.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

Laurus Labs Limited
CIN: L24239AP2005PLC047518
Registered Office: Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531021, Andhra Pradesh
Corporate Office: 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana
Phone: +91 40 6659 4333; Fax: +91 40 6659 4320
Email: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

NOTICE OF RECORD DATE

NOTICE is hereby given pursuant to the provisions of Section 91 of the Companies Act, 2013 and rules made thereunder and the Regulations 42 and 43 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, that the Board of Directors at their meeting held on October 21, 2022 approved the payment of interim dividend for FY 2022-23 @ Rs. 0.80 (40%) per share of Face Value of Rs. 2/- each and "November 04, 2022" is fixed as "Record Date" for determining the eligibility of the Shareholders and the Dividend amount will be paid on or after November 15, 2022.

Further, the notice is also available on the website of the Company at www.lauruslabs.com.

By order of the Board
For **Laurus Labs Limited**
Sd/- **G. Venkateswar Reddy**
Company Secretary

Place: Hyderabad
Date: October 21, 2022

చిన్నారిపై లైంగిక దాడి బాధ్యులను శిక్షించాలి

- హోం మంత్రి మహమూద్ అలీకి టిపిఎస్ వినతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

డివి పబ్లిక్ స్కూల్‌లో నాలుగేండ్ల చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన చిన్నారులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రజా సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం సమితి అధ్యక్షురాలు నీరా కిషోర్, ప్రధాన కార్యదర్శి సనా ఉల్లా ఖాన్, ఉపాధ్యక్షులు వినయ్ కుమార్ హోంమంత్రి మహమూద్ అలీకి వినతిపత్రం అందజేశారు. సంబంధిత స్కూల్ ప్రిన్సిపాల్, యాజమాన్యంపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చిన్నారులపై లైంగిక దాడుల నివారణకు విధానాన్ని రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా విద్యాసంస్థల్లో చిన్నారులపై లైంగిక దాడులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో చైల్డ్ సైకాలజిస్ట్‌ను నియమించాలనీ, ఈ నియామకం స్కూల్ యాజమాన్యంతో సంబంధం లేకుండా చేస్తే స్వతంత్రంగా పని చేయగలుగుతుందని పేర్కొన్నారు.

ఎస్‌బిఐ సిద్ధిపేట్ ఆఫీసుకు ఐజిబిసి గుర్తింపు

ప్రజాశక్తి-హైదరాబాద్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) సిద్ధిపేట్ రీజినల్ ఆఫీసు బిల్డింగ్‌కు ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజిబిసి) 'గోల్డ్ రేటింగ్' గుర్తింపు ఇచ్చింది. ఈ అవార్డును హైదరాబాద్‌లో జరుగుతున్న ఐజిబిసి కాన్ఫరెన్స్‌లో ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ డిజిఎం అండ్ సిడిఒ జితేంద్ర కుమార్ శర్మకు అందజేశారు.

పోడు వివాదంలో గిరిజన రైతు ఆత్మహత్యాయత్నం

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా
- బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి
- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి

తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న తుమ్మల వెంకటరెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పోడు భూముల సర్వే అనంతరం మళ్లీ తన భూమిని సర్వే చేయిస్తుండటంతో భూమి దక్కుతుందో లేదోనని ఆందోళనకు గురైన పోడు రైతు ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటన ములుగు జిల్లా తాడ్వాయి మండలం గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని నాంపల్లి బంజర గ్రామంలో జరిగింది. దాంతో రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. వివరాలిలా ఉన్నాయి..

బంజర గ్రామానికి చెందిన ఎల్లబోయిన నర్సింగరావు 20 సంవత్సరాల నుంచి పోడు వ్యవసాయం చేస్తున్నాడు. ఇటీవల ఆయన భూమిని అధికారులు సర్వే చేశారు. కానీ, కొందరు రైతుల వల్ల ఎఫ్ఆర్సీ కమిటీ, సర్పంచ్‌లు కలిసి తిరిగి రీ సర్వే చేస్తున్నారు. ఇది చూసిన నర్సింగరావు.. తన భూమి తనకు దక్కదేమోనని ఆందోళనకు గురయ్యాడు. గురువారం రాత్రి పురుగుల మందు తాగాడు. అతను ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలియడంతో శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో తాడ్వాయి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. రైతు నర్సింగరావు కుటుంబానికి న్యాయం చేయాలని, అతని భూమిని అతనికే ఇవ్వాలని, అక్రమ సర్వేను ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ ముల్కనూరు శ్రీనివాస్‌కు, స్థానిక పోలీస్‌స్టేషన్లలో వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ.. తాడ్వాయి మండలంలోని నాంపల్లిలో 2002 కంటే ముందు సిపిఎం ఆధ్వర్యంలో గ్రామాన్ని ఏర్పాటు చేసుకొని 20 కుటుంబాలు పోడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. అనేక కష్టాలు, వ్యయ ప్రయాసలకు ఓర్చి గ్రామం నిలబెట్టుకుని పోడు వ్యవసాయం చేసుకుంటుంటే.. ఆ భూమిని ఎఫ్ఆర్సీ కమిటీ ఆధ్వర్యంలో సర్వే చేశారన్నారు. అయితే, ఈ భూమిలో తాము గతంలో చెట్లు కొట్టామని చెప్పుకుంటూ గంగారం కాలనీకి చెందిన కొందరు రైతులు సర్పంచ్ ఆధ్వర్యంలో అక్రమంగా రీ సర్వే చేయిస్తున్నారని తెలిపారు. విషయం తెలుసుకున్న ఎల్లబోయిన నర్సింగరావు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని చెప్పారు. 20 ఏళ్ల నుంచి ఏ రోజూ గంగారం రైతులు ఆ భూముల దగ్గరకు రాలేదని, సాగు చేయలేదని తెలిపారు. ఈ రోజు అధికారులకు డబ్బు ఆశ చూపి అక్రమంగా సర్వే చేయించుకుని పట్టా పొందేందుకు యత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అటవీ హక్కు చట్ట ప్రకారం ఏ గిరిజనుడైతే కాస్తులో ఉన్నాడో వారికి మాత్రమే హక్కు పత్రాలు వస్తాయన్నారు. కానీ, అధికారులు నిజమైన పోడు రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాంపల్లి బంజర్‌లో రెండోసారి జరుగుతున్న రీ సర్వేను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండి.దావూద్, మండల కన్వీనర్ దుగ్గి చిరంజీవి, దాసరి కృష్ణ, చింతల రఘుపతి, పీరీల భాస్కర్, పాయం నారాయణ, మడే నాగమణి, బండ సారయ్య, కోరం శేఖర్, గిరిజనులు పాల్గొన్నారు.

సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి

సుస్థిర వ్యవసాయం ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సుస్థిర వ్యవసాయం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ రెడ్‌హిల్స్ ఉద్యాన శిక్షణాకేంద్రంలో ఆయిల్ పామ్ సాగు పురోగతి, నూనెగింజల సాగు, యాసంగి పంటలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాలానుగుణంగా అవసరమైన పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. నూనెగింజల సాగు ప్రోత్సాహంలో భాగంగా ప్రధానమైన ఆయిల్ పామ్ సాగును పెంచాలని ప్రభుత్వం నిర్ణయించి ముందుకు సాగుతున్నదన్నారు. 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుతో కొన్ని వేల కోట్ల రూపాయల రాష్ట్ర ఆదాయం పెరగడమే కాకుండా దాని ఉప ఉత్పత్తులు, వివిధ రకాల పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి పెరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం 1.78 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. అధిక వర్షాలు, ఇతర ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా, ఇప్పటివరకు 30,849 ఎకరాల్లో సాగు మొదలయిందనీ, వచ్చే మార్చి నాటికి 1.78 లక్షల ఎకరాల లక్ష్యం చేరుకోవాలన్నారు. ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహం, సూక్ష్మ సేద్య పరికరాల కొరకు ప్రభుత్వం నిధులను అందుబాటులో ఉంచిందని తెలిపారు. జిల్లాల వారీగా ఉద్యాన, వ్యవసాయ అధికారులు ప్రతి పది రోజులకోసారి సంయుక్త సమావేశాలు నిర్వహించి సాగు యోగ్యమైన భూమి, పంటల సాగు వివరాలు, ప్రోత్సహించాల్సిన పంటలపై చర్చించాలని మంత్రి ఆదేశించారు. యాసంగిలో శనగలు, వేరుశనగ, మొక్కజొన్న, నువ్వులు, ఆవాలు, ఇతర అపరాలు, ఆముదం సాగును ప్రోత్సహించాలని సూచించారు. ఆయిల్ ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఉద్యానశాఖ డైరెక్టర్ హన్మంతరావు, వ్యవసాయ శాఖ ప్రత్యేక కమీషనర్ హన్మంతు అధికారులు పాల్గొన్నారు.

భద్రాద్రి రాముని భూములు దురాక్రమణ

- ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ బోయినపల్లి వినోద్ కుమార్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

భద్రాద్రి రామాలయానికి సంబంధించిన సుమారు 650 ఎకరాల భూముల దురాక్రమణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతున్నదని ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ బోయినపల్లి వినోద్‌కుమార్ ఆరోపించారు. కేంద్రం ప్రభుత్వ వైఖరే ఇందుకు కారణమని పేర్కొన్నారు. రాముని పేరిట రాజకీయాలు చేయటం తప్ప భూముల రక్షణలో కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని తెలిపారు. భద్రాచలం నుంచి న్యాయవాదులు, పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో వినోద్ కుమార్‌ను కలిసి భద్రాద్రి రాముని భూముల ఆక్రమణల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాముడి భూముల అన్యాక్రాంతానికి కేంద్ర ప్రభుత్వమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఏకపక్షంగా ఆంధ్రప్రదేశ్‌లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విలీనం చేసిందనీ, దీంతో భద్రాద్రి రాముని భూములకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. ఆక్రమణదారుల నుంచి భూములను కాపాడాలని ఆ రాష్ట్ర రెవెన్యూ , ఎండోమెంట్, పోలీసు అధికారులకు భద్రాచలం దేవస్థానం ఈఒ ఫిర్యాదులు చేసినా.. ఆ ప్రభుత్వం పట్టించుకోలేదని పేర్కొన్నారు.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

Laurus Labs Limited

Regd.Office: Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
Corp.Office: 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad - 500034, Telangana, India.
Tel: +91 40 3980 4333 ; Fax: +91 040 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

(CIN: L24239AP2005PLC047518)

Extract of Unaudited Consolidated Financial Results of Laurus Labs Limited for the quarter and half year ended September 30, 2022 which are prepared in compliance with Indian Accounting Standards.

(₹ in Crores)

SL. No.	Particulars	Quarter ended			Half year ended		Year ended
		30-Sep-22	30-Jun-22	30-Sep-21	30-Sep-22	30-Sep-21	31-Mar-22
		(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Audited)
1	Total revenue from operations	1,575.89	1,538.94	1,203.48	3,114.83	2,481.98	4,935.57
2	Net Profit for the period (Before tax, Exceptional and/or Extraordinary items)	328.07	355.88	262.59	683.95	578.64	1,083.85
3	Net Profit for the period before tax (After Exceptional and/or Extraordinary items)	328.07	355.88	262.59	683.95	578.64	1,083.85
4	Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items)	233.39	252.23	203.95	485.62	445.56	832.23
5	Total Comprehensive Income for the period	228.78	251.23	202.96	480.01	443.70	833.26
6	Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items) attributable to:						
	i) Equity holders of the Company	232.81	251.28	201.90	484.09	443.29	827.52
	ii) Non-controlling interests	0.58	0.95	2.05	1.53	2.27	4.71
7	Total Comprehensive Income for the period attributable to:						
	i) Equity holders of the Company	228.20	250.28	200.91	478.48	441.43	828.55
	ii) Non-controlling interests	0.58	0.95	2.05	1.53	2.27	4.71
8	Equity Share Capital	107.47	107.47	107.32	107.47	107.32	107.47
9	Reserves (Excluding Revaluation Reserve) and Non-controlling interests as shown in the Audited Balance Sheet						3,243.72
10	Earnings Per Share (of ₹ 2/- each)						
	1. Basic : ₹ *	4.33	4.68	3.76	9.01	8.26	15.42
	2. Diluted : ₹ *	4.32	4.66	3.74	8.98	8.22	15.35

* Not annualised for quarter and half year ended.

Notes :

1. Additional information on Unaudited standalone financial results for the quarter and half year ended September 30, 2022

(₹ in Crores)

SL. No.	Particulars	Quarter ended			Half year ended		Year ended
		30-Sep-22	30-Jun-22	30-Sep-21	30-Sep-22	30-Sep-21	31-Mar-22
		(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Audited)
1	Total revenue from operations	1,498.16	1,495.25	1,176.20	2,993.41	2,396.80	4,707.04
2	Profit before tax	316.68	327.61	258.39	644.29	548.49	975.41
3	Profit after tax	227.44	231.61	197.63	459.05	419.71	750.09
4	Total Comprehensive Income for the period	227.28	231.46	197.30	458.74	419.05	750.89

2. The above is an extract of the detailed format of Quarterly/Half yearly Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Half yearly Financial Results are available on the websites of the Stock Exchanges and the Company namely www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com
3. The above financial results of the Company as reviewed by the Audit Committee has been approved by the Board of Directors at its meeting held on October 21, 2022.

By order of the Board
For **Laurus Labs Limited**
Dr. Satyanarayana Chava
Whole Time Director & Chief Executive Officer

Place: Hyderabad
Date : October 21, 2022